01ATP01F_01ATP01F.qxd 01-07-2025 PM 11:13 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 02 జూలై 2025 పేజీలు : 04

గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా గమనించండి

- రూ.200 ఉన్న పింఛన్‌ని 4వేల వరకు చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబే..
- బుక్కచర్ల గ్రామంలో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత..

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

పింఛన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, జులై 1 ప్రభాతవార్త

గత ప్రభుత్వానికి.. ఈ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన తేడాను ప్రజలు గమనించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. రాప్తాడు మండలం బుక్కచర్ల గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

స్థానిక టీడీపీ నాయకులు, అధికారులతో కలసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేస్తూ.. ప్రతి నెల సచివాలయ సిబ్బంది ఇంటికి వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. 15వేల పింఛన్ అందుకున్న నల్లప్ప ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించి.. పింఛన్ అందజేశారు. ఆ తర్వాత అతని ఇంట్లోనే ఎమ్మెల్యే సునీత స్వయంగా టీ చేసి..అందరికీ అందజేశారు. అనంతరం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు రాధాకృష్ణ పాఠశాల కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. చెరువులో విద్యుత్ లైన్ ఉందని చెప్పగా.. అది మార్చడానికి అనుమతులు, అంచనాలు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. రెండు వందలు ఉన్న పింఛన్ ను నాలుగు వేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గతంలో పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 5వేలు మాత్రమే ఇచ్చే వారని.. దానిని 15వేలు చేశారన్నారు. ఒక్క రాప్తాడు నియోజకవర్గంలోనే 46వేల 628మందికి ప్రతి నెల 21కోట్ల రూపాయలు పింఛన్లు అందిస్తున్నట్టు చెప్పారు. అలాగే తల్లికి వందనం కింద 40కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమ చేశారన్నారు. పిల్లలకు 5కోట్లరూపాయల విలువ చేసే విద్యా కానుక కిట్లు అందజేశామన్నారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. ఈనెలలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తారని.. వచ్చే నెలలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలవుతుందన్నారు. మనం చేస్తున్న ఈ మంచి ప్రతి కార్యకర్త, బూత్ ఇన్ ఛార్జి ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మనం ఏం చేశాం.. రానున్న రోజుల్లో ఏం చేయబోతున్నాము, ఇంకా ఎవరికైనా పథకాలు అందలేదా వంటి అన్ని అంశాలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. మరోవైపు టీడీపీ హయాంలో వచ్చిన జాకీ పరిశ్రమను తోపు సోదరులు కమీషన్ల కోసం బెదిరించి వెళ్లగొట్టారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జాకీ స్థానంలో రేమండ్‌ను తీసుకొచ్చామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

కూటమి పాలనలో సుపరిపాలన...ప్రజలకు స్వేచ్ఛ : ఎమ్మెల్యే రాజు

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ జులై 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో 2024 ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో 95శాతం స్ట్రైక్ రేట్ తో, 164 స్థానాల్లో విజయ దుందుభి మోగించి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి పాలనతో ప్రజలకు సుపరిపాలన, స్వేచ్ఛ రెండూ లభిస్తున్నాయని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు . మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు అభిప్రాయం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,ల తో కలిసి తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ:వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు వాక్కు స్వాతంత్రం కోల్పోయారు. స్వేచ్ఛగా బ్రతికే హక్కును కోల్పోయారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు భయం గుప్పిట్లో బిక్కు బిక్కుమంటూ జీవనం కొనసాగించాల్సి వచ్చింది. అరాచక పాలనను నిలదీసిన వారిపై అక్రమ కేసులు, నిర్బంధాలు, కక్షసాధింపులు, వేధింపులు, హత్యలు, ఆస్తుల విధ్వంసం వంటి దుర్మార్గాలకు వైసీపీ పాలకులు పాల్పడ్డారన్నారు.. రాష్ట్ర మహిళల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. రైతులు ఆత్మహత్యల బాట పట్టినా కనీసం నాటి పాలకులు పట్టించుకోలేదు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అల్లాడిపోయారు. ఇలాంటి క్లిష్టతరమైన పరిస్థితుల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడుపుతోందన్నారు. గతంలో వైసీపీ పాలకుల చేతిలో దోపిడీకి గురైన రాష్ట్ర ఖజానాను తిరిగి నింపేందుకు పెట్టుబడులను సాధించేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోంది. కేవలం 365రోజులు కూటమి ప్రభుత్వ పాలనలో 95 దిగ్గజ కంపెనీలను తీసుకొచ్చి రూ.5.34లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. రాష్ట్ర యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నెరవేర్చే దిశగా ఇప్పటి వరకు తెచ్చిన పెట్టుబడుల ద్వారా 4,73,000 ఉద్యోగాలను సాధించాం. వీటిలో మూడొంతులు రూ.3,19,217కోట్ల పెట్టుబడులు, 3,50,573 ఉద్యోగాలు రాయలసీమ ప్రాంతానికి, అక్కడి యువతకు కూటమి ప్రభుత్వం కేటాయించమన్నారు.. అన్ని ప్రాంతాలకు అభివృద్ధి వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రమంతా అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రచిస్తూ ముందుకు సాగుతోందన్నారు. నిలిచిపోయిన అమరావతి, పోలవరం పనులను పట్టాలెక్కించి త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రభుత్వం శరవేగంగా పనులు జరుపుతోంది. ఈ విధంగా కూటమి ప్రభుత్వం ఒక్క సంవత్సర కాలంలోనే సుపరిపాలనతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, సంక్షేమాన్ని కూడా అందిస్తోంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేని వైసీపీ పాలకులు ప్రభుత్వం పై విషప్రచారం, కుట్రపూరిత కార్యక్రమాలతో ప్రజలను అయోమయానికి గురిచేయాలని ప్రయత్నాలు చేస్తోంది అని అన్నారు. ఇలాంటి అరాచక శక్తుల పట్ల కూటమి నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి. కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టడంతో పాటు, రాష్ట్రాన్ని కూడా అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలబెట్టడంలో ప్రతి కార్యకర్త, నాయకుడు తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉంది. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారికి అవసరమైన సేవలు అందించాలి. వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పార్టీ నాయకులు, కార్యకర్తలకు వివరించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ విధిగా కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి .మార్కెట్ యార్డ్ చైర్మన్లు, డైరెక్టర్లు, 5 మండలాల కన్వీనర్లు, జనరల్ సెక్రటరీలు, బూత్ కన్వీనర్లు, కో బూత్ కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, యూనిట్ కో కన్వీనర్లు, క్లస్టర్ కన్వీనర్లు, క్లస్టర్ కో కన్వీనర్లు, టీడీపీ జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీ మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కుటుంబ సాధికార సారధులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు . తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వానికి గండి కొట్టిన వారిని వదిలి నా పైన నిందలా..?

- పోలీసులు భిన్నభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..
- నకిలీ స్టాంపుల వ్యవహారంపై స్పందించిన కళ్యాణదుర్గం టిడిపి నేత ఉన్నం మారుతి చౌదరి

అనంతపురం, జులై 1 ప్రభాతవార్త బ్యూరో

నకిలీ ఈ స్టాంపులు వ్యవహారంలో పోలీసులు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వానికి గండి కొట్టిన వారిని వదిలి నాపై నిందలు వేస్తున్నారని కళ్యాణదుర్గం టిడిపి నేత మారుతి చౌదరి అభిప్రాయపడ్డారు. నకిలీ ఈ స్టాంపులు వ్యవహారాన్ని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారికి తెలియజేసినందుకు నాపై కక్ష కట్టి రాజకీయంగా దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని ఆయన వెల్లడించారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కళ్యాణదుర్గంలో పుట్టి.. ఇక్కడే పెరుగుతూ.. స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న నాకు ఎవరెవరు ఎలాంటి వారో ఏమిమేమి చేస్తున్నారో.. నాకున్న పరిచయాల వల్ల వాళ్లు తెలియజేస్తుంటారు. అందులోభాగంగా ఎర్రప్ప అలియాజ్ బాబు మీ సేవలో అవినీతి జరుగుతోందని, అలాగే ఈస్టాంప్‌లలో, ప్రభుత్వానికి కట్టవలసిన నాలా చలానాలు తప్పుడు మార్గంలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారనినాకు సమాచారం అందించారు. ఇది వాస్తవమా.. కాదా..? అని మీసేవ నిర్వాహకుడు ఎర్రప్ప అలియాజ్ బాబుని నేను చరవాణి ద్వారా రెండు సార్లు అడిగాను, అందుకు సంబంధజంచిన ఆధారాలు కూడా ఉన్నాయి. అంతే తప్పా మరెప్పుడు మీసేవ బాబుని ఫోన్ ద్వారా గాని, లేదా మరెప్పుడు సంప్రదించలేదు. ఇందులో గత పది రోజులుగా మావాళ్లు చాలా మంది బాధపడుతున్నారు. ఇదే విషయంపై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు తెలియజేశారాఉ. దీంతో అధికారులు అప్రమత్తమై ఎర్రప్ప అలియాజ్ మీసేవ బాబును తనిఖీ చేశారు. ఈ కక్షతో తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్ర పన్నుతున్నారని మీ ద్వారా తెలుపుతున్నానన్నారు. కేవలం ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని బాధ్యత గల పౌరుడిగా తెలియజేసినందుకు, మరిన్ని అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్నారన్న అక్కసుతో ఈ విధంగా నాపై నెపం వేసి కుట్ర చేస్తున్నారన్నారు. అసలైన బాధితులు ప్రభుత్వం కానీ మరెవరు కాదు అని తెలుపుతున్నానన్నారు. అయితే కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టిన వ్యక్తులను వదిలేసి, బయటపెట్టిన వారిపై నిందలు వేయడం ఎంత వరకు సమంజసం. ఒకసారి ఆడిట్‌లో బయటపడిందని, మరోసారి మారుతి చౌదరి బయటపెట్టాడని ఇలా పోలీసులు భిన్న ప్రకటనలు చేయడం ఎంత వరకు సబబు. ప్రజలకు అన్ని విషయాలు మీడియా ద్వారా తెలుపుతున్నానని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఉన్నం మారుతి చౌదరి తెలియజేశారు.

టిడిపి నేత ఉన్నం మారుతి చౌదరి

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూలై 1 ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సత్ఫలితాలతో నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, సైనిక సంక్షేమం, మెప్మా శాఖల అధికారులతో ఆయా శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పనితీరుపై ప్రతి నెల వారిగా జరిగే సమావేశం నిర్వహించి అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రతి కుటుంబంలో ఒకరు వ్యాపారవేత్తగా ఎదిగే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ హాస్టళ్లను ఆయా శాఖల అధికారులు ఖచ్చితంగా తనిఖీ చేసి వాటి స్థితిగతులపై నివేదిక సమర్పించాలన్నారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ ద్వారా 35 మంది దాకా మాజీ సైనికులు భూమి కోసం దరఖాస్తు చేసుకోగా ఈ విషయంపై తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. హిజ్రాలకు గుర్తింపు కార్డు మంజూరు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో తనకు హిజ్రాల ఆగడాలపై పలు ఫిర్యాదులు వచ్చాయని వాటిని అరికట్టే క్రమంలో జిల్లా ఎస్‌పికి వికలాంగుల శాఖ అధికారి ద్వారా ప్రత్యేక లేఖను సమర్పించి ఆగడాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వ ఖాజీల రెన్యువల్స్, మసీదుఇమామ్, మోజనులు మరియు పాస్టర్ల వేతనాలు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, మెప్మా పిడి విశ్వజ్యోతి, బిసి సంక్షేమ శాఖ అధికారి సుబ్రమణ్యం, వికలాంగుల శాఖ అధికారి అర్చన, మైనార్టీ కార్పోరేషన్ శాఖ అధికారి జగన్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దారెడ్డి వెంట వస్తున్న వైసీపీ నాయకులందరూ

గత ఐదేళ్లలో ఏం జరిగిందో తెలుసుకొని మాట్లాడాలి

- మాజీ ఎమ్మెల్యే అవినీతి చిట్టాను, ఎఫ్ఐఆర్‌లను వైసీపీ నేత ఇళ్లకు పంపుతా - గత ఐదేళ్లు నన్ను వేధించారు..
- మోటార్ యాక్ట్ కింద నన్ను జైలుకు పంపారు - నన్ను ఎస్పీ తాడపత్రికి పంపలేదని పదేపదే అంటున్నారు
- పెద్దారెడ్డిని తాడపత్రి పంపాలని జిల్లా ఎస్పీని కోరుతున్నాను - పెద్దారెడ్డి తాడపత్రికి వస్తే రాళ్లతో దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నారు
- తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు సంచలనం - వైసీపీ నేతల ఆరోపణలకు కౌంటర్ ఎటాక్

అనంతపురం, జూలై 1 ప్రభాతవార్త బ్యూరో

వైసీపీ నేత, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై టిడిపి నేత, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నిసార్లు ఎస్పీని కలిసినా తనను తాడపత్రికి పంపలేదని కేతిరెడ్డి పెద్దారెడ్డి పదేపదే అంటున్నారూ.. మొన్న పెద్దారెడ్డి తాడపత్రి వచ్చినప్పుడు తమ వర్గీయులు టాక్టర్లతో రాళ్లు పోసుకొని దాడి చేసేందుకు సిద్ధంగా ఉండిరి.. కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడపత్రికి పంపాలని ఎస్పీని ఇప్పుడు కోరుతున్నా.. అక్కడ ఏం జరుగుతుందో చూస్తాడంటూ తాడపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హాట్ హాట్‌గా కామెంట్స్ చేశారు. అనంతపురంలోని లక్ష్మినగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ముండ రాజకీయాలు చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేసిన ఆరోపణలను గుర్తుచేస్తూ నేను ముండ నా కొడుకునే పెద్దారెడ్డి.. మరి నువ్వు ఏమిటో తెలుసుకుని మాట్లాడు.. నిన్ను ఏమని అనాలి అంటూ ఒక జంతువుతో పోలిస్తూ జెసి ప్రభాకర్ రెడ్డి పత్రికల్లో రాయలేని భాషలో తిట్ల వర్షం కురిపించారు. ప్రస్తుతం పెద్దారెడ్డి వెంట నడిచే వైసిపి జిల్లా నాయకులు కూడా గత ఐదేళ్లలో పెద్దారెడ్డి తాడపత్రిలో ఏం చేశారు..? ఎలా అవినీతికి పాల్పడ్డారు..? నన్ను ఏ విధంగా జైలు పాలు చేసి ఇక్కట్ల గురి చేశారు తెలుసుకొని మాట్లాడాలని జేసీ ప్రభాకర్ రెడ్డి అంటూ కొందరు వైసీపీ జిల్లా నాయకుల పేర్లను ప్రస్తావిస్తూ తమదైన శైలిలో వ్యంగస్త్రాలు సంధించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి శైలజనాథ్, మాజీ ఎంపీలు గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వై.శివరామిరెడ్డి తదితర పేర్లను జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రస్తావిస్తూ వారిని కూడా పలు విషయాల్లో ప్రశ్నించారు. ఉమ్మడి అనంతరం జిల్లాలో పలువురు వైసీపీ నాయకులతో తనకు సంబంధాలు ఉన్నాయని, గత సంబంధాలను గుర్తు చేస్తూ కొందరు పేర్లు ప్రస్తావిస్తూ జెసి ప్రభాకర్ రెడ్డి ఆరోపణలు చేశారు. తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎన్నో కార్యక్రమాలు చేసినా, గత ఐదేళ్లలో నన్ను జైలుకు పంపడం వంటి ఎన్నో చర్యలకు దిగినా వైసీపీ నేతలు వాస్తవాలు తెలుసుకోకుండా పెద్దారెడ్డి వెంట తిరుగుతున్నారని, వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. పై అధికారులు చెప్పారంటూ గత ఐదేళ్లలో తాడపత్రిలో పోలీస్ అధికారులు కూడా నన్ను ఎంతో ఇబ్బందులు కురిచేశారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి తాడపత్రిలో ఉన్న ఇంటికి రిజిస్ట్రేషన్ లేదని, అన్ని అక్రమాలని, పుట్లూరు మండలం కోమటికుంట్లలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నాడని, పెట్రోల్ బంకు నిర్వహణలో అవినీతి పాల్పడ్డారని, తాడపత్రిలో మోర్ కాంప్లెక్స్ విషయంలో అక్రమాలు పాల్పడ్డారని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. నేను గన్‌మెన్ లేకుండా తిరుగుతున్నాను...: నేను ఎవరికీ భయపడనని, గన్‌మెన్‌లు లేకుండా తిరుగుతున్నానని, ప్రజాబలం నాకు ఉందని, నన్ను ఎవరు ఏమి చేసుకోలేరని తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. గన్‌మెన్‌లతోపాటు, ప్రైవేట్ గన్‌మెన్‌లను వెంటబెట్టుకొని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తిరుగుతున్నాడని ఆయన విమర్శించారు. తాడపత్రి పట్టణం అభివృద్ధి ధ్యేయంగా అనేక చర్యలు తీసుకుంటున్నానని, ఇటీవల పుట్లూరు రోడ్లలో ఆక్రమణలు తొలగించారని, ఒకచోట నాలుగు సమాధులను తొలగించినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తున్నందున ఎవరు అడ్డు చెప్పడం లేదని ఆయన వివరణ ఇచ్చారు.. దివంగత మాజీ ఎమ్మెల్యే సూర్య ప్రతాప్ రెడ్డి లేకపోతే కేతిరెడ్డి పెద్దారెడ్డి జీరో అని, ఇటీవల కాలంలో ప్రస్‌మీట్‌లో ఏదంటే అది మాట్లాడుతున్నాడని జెసి ఆరోపించారు. ఇకనుంచి నేను మంచి మార్గంలో వెళ్లాలని భావిస్తున్నాను అని, పెద్దారెడ్డిని కూడా తిట్టదలుచు కోలేదని, తాడపత్రిని ఆదర్శమైన పట్టణంగా తీర్చిదిద్దాలనుకుంటున్నానని, తాడపత్రిలో వివిధ అభివృద్ధి పనులు చేసి ప్రజల మన్నలను పొందాలనుకుంటున్నట్లు ఆయన వివరించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తాడపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి

పెద్దారెడ్డి మాట్లాడిన వీడియోలను చూపిస్తూ..:

తాడపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి పలు సందర్భాల్లో తనపై దూరుసుగా మాట్లాడాడని కొన్ని వీడియోల ప్రసారాలను కూడా జెసి ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో చూపిస్తూ తనదైన శైలిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై ఘాటు ఆరోపణ చేయడం గమనించదగ్గ విషయం. ఇదే సమయంలో కొన్ని బైండింగ్ పుస్తకాలను కూడా తన టేబుల్ పై పెట్టుకుని ఇవన్నీ ఎఫ్ఐఆర్‌ల, పెద్దారెడ్డి అవినీతి చిట్టాలు అంటూ విలేకరులకు చూపించారు. వీటిలో కొన్నిటిని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్ తదితరులకు పంపుతానని జెసి ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు.

సుపరిపాలనతో తొలి అడుగు విజయవంతం చేద్దాం

- పదవుల కేటాయింపులో అధిస్థానం నిర్ణయాన్ని గౌరవిస్తాం - స్థానిక సంస్థల్లో విజయం సాధించేలా బలమైన జట్టు ఎంపిక చేద్దాం.
- అవకాశాలు రానివారికి భవిష్యత్తో తప్పక కల్పిస్తా.పార్టీ శ్రేణులకు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హితబోధ.

రాయదుర్గం జూలై 1 ప్రభాతవార్త

కూటమి పాలనలో ఎవరికి ఏ పదవులు ఇవ్వాలో నిర్ణయించుకునే అధికారం మీకే అప్పగించాం. మీ నిర్ణయానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. ఇప్పటికీ ఎవరికైనా అసంతృప్తి ఉంటే... రాబోయే రోజుల్లో తప్పక మంచి అవకాశాలు కల్పిస్తాం. పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారందరికీ మంచి గుర్తింపు ఉంటుంది. పార్టీ అధిస్థానం ఆదేశానుసారం రేపటి నుండి 30 రోజులపాటు నిర్వహించబోయే సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి కలిసి రావాలని" పార్టీ శ్రేణులకు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజనేయస్వామి ఫంక్షన్ హాలు లో మంగళవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాబోయే నెల రోజులు పార్టీ బలోపేతానికి అత్యంత కీలకమన్నారు. ప్రతి ఒక్కరు రోజులో కనీసం మూడు గంటల పాటు గ్రామాల్లో ప్రతి ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రజలతో మమేకమై కూటమి విజయాలను ప్రజలకు వివరిచాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒకే ఏడాదిలో కూటమి ప్రభుత్వం దాదాపు నెరవేర్చుతోందన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక చేయూత అందుతుందన్నారు. అలాగే ఆగస్ట్ 15 నుండి మహిళలకు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలవుతుందన్నారు. ఏడాదిలో మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, పింఛన్ రూ.వెయ్యి పెంపు, తల్లికి వందనం, తదితర సంక్షేమ పథకాలను ఆచరణలో పెట్టమని వివరించారు. స్థానికంగా రాయదుర్గం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి చేపట్టిన అనేక అంశాలను వివరించారు. జీడిపల్లి నుండి భైరవాణితిప్ప ప్రాజెక్ట్ కు కృష్ణా జలాల పంపిణీకి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవు తాయన్నారు. ఆవులదట్ల, మల్యామ్ ఉపకాలువ ల నిర్మాణం, రూ.32కోట్లతో తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు, కానేకల్లు లో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సన్నాహాలు చేపట్టామన్నారు. కానేకల్లు లో రూ.48కోట్లతో బ్రిడ్జి నిర్మాణం, రహదారుల నిర్మాణం, గ్రామాల్లో సి సి రహదారులు, గోకులం షెడ్లు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఒకేరోజు అన్ని గ్రామీలలో సమావేశాలు నిర్వహించి గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై తీర్మానాలు చేయటం జరిగిందన్నారు. యువనేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో ఒకేసారి 16500 టీచర్ పోస్టుల భర్తీకి సన్నాహాలు చేశామన్నారు. అధికారంలోకి రాగానే రైతులకు కలవపెట్టిన రైతు టైటిల్ డీడ్ యాక్ట్ రద్దు చేశామన్నారు. వైకాపాలో ఆగిపోయిన అభివృద్ధిని తిరిగి పట్టా లెక్కించామన్నారు. రైతాంగానికి అవసరమైన 68 ప్రభుత్వ పథకాలను పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సూక్ష్మ నీటిపారుదల పరికరాలను తిరిగి సబ్సిడీ పై అందిస్తున్నట్లు వివరించారు. అర్థంతరంగా ఆగిపోయిన గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల భవనాల నిర్మాణం, రూ.మూడు కోట్లతో రాయదుర్గం అభివృద్ధి పనుల ప్రారంభం తదితర అంశాలపై ప్రజలకు వివరించాలన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం ఆదుకుంటూ వస్తుందన్నారు. గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ధాన్యం, జొన్న, కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి కనీస మద్దతు ధరపై కొనుగోలు చేశామన్నారు. అకాల వర్షాల

టిడిపి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే రాజు



టీడీపీ కార్యకర్త కుటుంబానికి చెక్కు అందజేసిన దృశ్యం

మడకశిర టౌన్ జూలై 1 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గం మడకశిర మండలం వైబీ హళ్లి పంచాయతీ బుడ్డె పాళ్యం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వెంకటేష్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. వెంకటేష్ కు టీడీపీ సభ్యత్వం ఉండడంతో స్థానిక శాసన సభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం అందించారు. పార్టీ కేంద్ర కార్యాలయం కార్యకర్త వెంకటేష్ కుటుంబానికి రూ.5లక్షల చెక్కును పంపించింది. ఈ చెక్కును ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, స్థానిక నాయకులు, కార్యకర్తలు వెంకటేష్ కుటుంబానికి మంగళవారం అందించేశారు. తమ కుటుంబాన్ని కష్టకాలంలో ఆదుకున్న ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు, యువ మంత్రివర్యులు నారా లోకేష్, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వెంకటేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే రాజ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు, స్థానిక నాయకులకు వెంకటేష్ కుటుంబ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు.

ఆసుపత్రిలో సిటీస్కాన్ ఏర్పాటు చేయండి

హిందూపురం టౌన్ జులై 01 ప్రభాతవార్త

మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు కరణం నాగేష్ బాబు మంగళవారం విజయవాడలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ లేకపోవడంతో బయట చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తుండడంతో పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంత్రికి తెలిపారు. దీనికి మంత్రి స్పందిస్తూ సిటీ స్కాన్ వెంటనే ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

వేణురెడ్డితో వైసిపి నాయకులు

హిందూపురం టౌన్ జులై 01 ప్రభాతవార్త

హిందూపురం నియోజకవర్గం వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు సమిష్టిగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ నాయకుడు వేణురెడ్డి సూచించారు. మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 13వ వార్డు ఎస్ సడ్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వేణు రెడ్డిని కలిశారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే దిశగా ప్రతి ఒక్క నాయకుడు కృషి చేయాలని వేణురెడ్డి సూచించారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి నూతన అధ్యక్షుడిని కలిసిన రమేష్ రెడ్డి

హిందూపురం టౌన్ జూలై 01 ప్రభాతవార్త

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి,వి, ఎన్ మాధవ్ తో రమేష్ రెడ్డి

బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పి,వి, ఎన్ మాధవ్ ను మంగళవారం హిందూపురం బీజేపీ నాయకుడు సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ మాధవ్ నేతృత్వంలో పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని అన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

మండల పరిధి గ్రామ పొలాల్లో బోర్ వెల్ ద్వారా తవ్వకాలు

తాడిమర్రి జూలై 1 (ప్రభాతవార్త)

మండలంలో కేంద్ర ప్రభుత్వ అనుమతులతో ఆయిల్ మరియు గ్యాస్ నిక్షేపాల వెలికితీత కోసం ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్జిసి) ఆధ్వర్యంలో అన్వేషణ శరవేగంగా సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా శాటిలైట్ సర్వే ద్వారా నిర్ధారించిన చిన్నచిగుళ్ల రేవు, తిరుమలాపురం (మోదుగులకుంట) తాడిమర్రి కొండమనాయుని పాల్యం, కునుకుంట్ల గ్రామాల పరిధిలోని పొలాల్లో రైతుల సమ్మతంతో తవ్వకాల పనులను వేగవంతం చేశారు నిర్దేశించిన ప్రాంతంలో ప్రతి60, అడుగులకు ఒకచోట 80, నుండి90,అడుగుల లోతు ప్రతి మూడు కిలోమీటర్లకు 200 అడుగులు బోర్ వెల్ ద్వారా తవ్వకాలు చేపట్టారు. తవ్వకాలు చేపట్టిన ప్రదేశాల్లోని నమూనాలను పరిశోధనల కోసం డెహ్రాడూన్ నిక్షేపాల పరీక్ష కేంద్రంలో పరీక్షించడం జరుగుతుందని ఓఎన్జిసి పిఆర్ఓ వరుణ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్, గ్యాస్, నిక్షేపాల కోసం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల తో పాటు. కడప, నంద్యాల జిల్లాల్లో ఓఎన్జి సంస్థ శాటిలైట్ సర్వే ద్వారా నిర్దేశించిన ప్రాంతాల్లో తవ్వకాలద్వారా పరిశోధనలు చేపట్టడం జరుగుతోందని అన్నారు. ఆయిల్, గ్యాస్ నిక్షేపాలు లభించిన భూములను కేంద్ర ప్రభుత్వం సంబంధిత రైతుల ద్వారా లీజుకు తీసుకొని వాటిని అభివృద్ధి చేసి రైతులకు పరిహారం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఆయిల్ గ్యాస్ నిక్షేపాలు లభిస్తే సంబంధిత గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని అందుకోసం ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

వైసిపి చెందిన చైర్మన్ ఉన్నప్పుడే ఓకే చెప్పారు

-క్లారిటీ ఇచ్చిన కమిషనర్

- రూ. కోటి కి చెక్కులు ఇవ్వడంపై తప్పే

ఆధారాలను వెల్లడిస్తున్న కమిషనర్

హిందూపురం, జూలై 1 ప్రభాతవార్త

80 లక్షల రూపాయల విలువైన మురికి కాలువలో పూడిక తీసే డీసెల్టింగ్ పనులను సెకండ్ కాల్ లో సింగిల్ టెండర్ కే ఎక్సెస్ పై వైసీపీకి చెందిన అప్పటి మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి ఉన్నప్పుడే ఆమోదించడం జరిగిందని కమిషనర్ మల్లికార్జున క్లారిటీ ఇచ్చారు. సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై వైసీపీ కౌన్సిలర్లు శివకుమార్, వైస్ చైర్మన్ జబీవుల్ల తదితరులు అభ్యంతర వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ అంశంపై ప్రత్యేకంగా మంగళవారం కౌన్సిలర్లు సమావేశం ఏర్పాటు చేయగా చైర్మన్ రమేష్ కుమార్ హాజరయ్యారు. తమ పార్టీకి చెందిన చైర్మన్ ఈ వివాదాస్పద అంశాన్ని ఆమోదించడం జరిగిందని తెలుసుకున్న కౌన్సిలర్లు అయోమయానికి గురయ్యారు. అయినప్పటికీ శివకుమార్ మాట్లాడుతూ ఏ పార్టీకి చెందిన చైర్మన్ అన్నది అంశం కాదని, ప్రజల డబ్బు ఖర్చు చేసే టెండర్ అంశంలో మూడవ కాల్ ఎందుకు చేయలేదని, అదే కాంట్రాక్టర్ కు ఎందుకు కేటాయించారని మళ్లీ ప్రశ్నించడం ఆసక్తికరంగా మారింది. ఆనాడు కౌన్సిల్ సభ్యులు అందించిన డీసెంట్ నోట్ ను కూడా కలెక్టర్ కు పంపించిన రికార్డులు చూయించారు. ఇందులో భాగంగా పనిచేసిన ప్రతి దానిని జియో ట్యాగ్ ద్వారా రికార్డు చేసి పనికి ముందు పని తర్వాత ఫోటోలను జతపరిచి ఎప్పటికప్పుడు రికార్డు ఉంచామని తెలుపుతూ ఆ రికార్డును కూడా వారికి చూపించడం జరిగింది. యిందులో నిబంధనలు కు అనుగుణంగా వ్యవహరించమన్నారు. అయితే వివిధ పనులకు రూ. కోటిని చెక్కుల రూపంలో గత కమిషనర్ చెల్లించడం తప్పేనని దీనిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపిస్తామని చైర్మన్, కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు రామచంద్ర, వెంకట నాగేంద్రబాబు, మల్లికార్జున, టిడిపి కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్ కుమార్, గిరిధర్, బిజెపి కౌన్సిలర్ అంజలి, డిఇ దస్తగిరి, ఏఈ లు జనార్ధన, శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోందిలో పంటల సాగు, దిగుబడులపై రైతులకు అవగాహన

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

గోరంట్ల, జూలై 1 ప్రభాతవార్త

గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీలోని కాటేపల్లి, పడిగేపల్లి గ్రామాల్లోని రైతు సేవాకేంద్రాల పరిధిలో మండల వ్యవసాయాధికారి శంకర్‌నాయక్ అధ్వర్యంలో మంగళవారం పొలం పిలోస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రాగి, మినుము విత్తన మినికిట్స్, మొక్కజొన్న, వేరుశనగలో విత్తనశుద్ధి, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం, కత్తెర పురుగు నివారణ గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం, యాంత్రీకరణలో భాగంగా డ్రోన్ స్ప్రేయర్, ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రైతు సేవాకేంద్రం సిబ్బంది, నాయకులు, రైతులు, ఏపి సిఎన్ఎఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజధానిలో రాష్ట్ర అధ్యక్షునికి గోరంట్ల బిజెపి నేతల అభినందనలు

బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షునికి, మంత్రి సత్యకుమార్‌కు శుభాకాంక్షలు తెలియచేస్తున్న బిజెపి నేతలు

గోరంట్ల జులై 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్‌ను విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో బిజెపి శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో గోరంట్ల మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు, మంత్రి సత్యకుమార్‌కు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, పరిగి వేణుగోపాలరావు, వెంకటాచలం, ఈశ్వర్‌రెడ్డి, పూల గంగాధర్, హిందూపురం నగేష్, ఉదయ్, చక్రపాణిరెడ్డి, నరసింహమూర్తి, ఆదిమూర్తి, శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ అభివృద్ధికి గొప్ప విజన్ కలిగిన సీఎం

- పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్త చెరువు జులై 1 ప్రభాతవార్త

పెన్షన్ పంపిణీ చేస్తున్న మాజీమంత్రి పల్లె

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విజన్ కలిగిన నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం కొడవ గాని పల్లి, మైలేపల్లి తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పర్యటించి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ మంత్రికి కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి ఒక విజన్ కలిగిన నేత ముఖ్యమంత్రి కావడం వల్ల అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి వైపు నడిపిస్తున్నాడని పేర్కొన్నారు. . జగన్ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. దీంతో రాష్ట్రం అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మారి అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని అన్నారు .అలాంటి రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా జులై రెండు నుంచి ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో కన్వీనర్లు ఒలిపి శ్రీనివాసులు రామకృష్ణ టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు ,కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ,మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ, బండ్లపల్లి రాజు స్టోర్ డీలర్ మేకల శివ, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్దాం

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, జులై 1, ప్రభాతవార్త

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలన్నీ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల కన్వీనర్లు, క్లస్టర్లు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ, బూత్ కమిటీ, సాధికారత కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 2 బుధవారం నుంచి ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మొదటి రోజు అమడగూరు మండలం కస్ససముద్రం నుంచి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం విధ్వంసానికి గురై అప్పట్లో ఉన్న రాష్ట్రాన్ని విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు చక్కపెడుతున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. ఇచ్చిన హామీ మేరకు అమలు చేయడం జరిగిందన్నారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు

రైతులకు సూచనలు అందజేస్తున్న ఏడిఏ లక్ష్మానాయక్

బత్తలపల్లి, జులై 1 ప్రభాతవార్త

పంటలు సాగు చేసే రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే మార్గాన్ని ఎంచుకోవాలని ధర్మవరం ఎడిఏ లక్ష్మానాయక్ పేర్కొన్నారు. మంగళ వారం మండలంలోని తంబాపురం, అనంతసాగరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏ డి ఏ లక్ష్మానాయక్ రైతులకు ఖరీఫ్ సాగులో తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడికి పాటించాల్సిన సూచనలు లోతు దుక్కులు దున్నుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం, పంట మార్పిడి చేయడం, చీడపీడలను మొదటి దశలోనే గుర్తించి తక్కువ ఖరీదైన మందులను పంటలకు వినియోగించడం లాంటి విషయాలు తెలియజేశారు. అలాగే రైతులకు పురుగు మందుల పిచికారి కొరకు డ్రోన్ 80 సబ్సిడీతో అందజేస్తామన్నారు. ఆసక్తి గల రైతులు పూర్తి సమాచారం కొరకు మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మా నాయక్ మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, వ్యవ సాయ విస్తరణాధికారి, రైతు సేవ కేంద్రం సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత

బత్తలపల్లి, జూలై 1 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోనే ఆరోగ్యానికి భద్రత లభిస్తుందని వైద్యాధికారి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పిహెచ్సి నందు వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో జాతీయ డెంగ్యూ వ్యాధి మాసోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతి శుక్రవారం కచ్చితంగా డ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేకుంటే దోమలు వృద్ధి చెంది జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నదని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజలు వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, సి హెచ్ ఓ రాజశేఖర్, సూపర్వైజర్ అశ్వర్థ నారాయణ, గౌరమ్మ, ఫార్మసీ ఆఫీసర్ సరస్వతమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ రాఘవ, ఆరోగ్య కార్యకర్తలు దేవిడ్జ్ మారుతి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్‌గా తిపేంద్ర నాయక్

బాధ్యతలు తీసుకుంటున్న స్వీకరిస్తున్న సూపర్డెంట్ తిపేంద్ర నాయక్

ధర్మవరం రూరల్ జూలై 1 ప్రభాతవార్త

పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ గా డాక్టర్ తిపేంద్ర నాయక్ బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ మాధవి ఇదే ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ గైనకాలజీ స్పెషల్ డాక్టర్ కొనసాగుతున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు, కార్యాలయ సిబ్బంది డాక్టర్ తిపేంద్ర నాయక్ కు శుభాకాంక్షలు అని తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి బాటలో నడుపుతానని, రోగులకు అందరికీ అందుబాటులో ఉంటానని, ఆరోగ్యమే మహాభాగ్యం అన్న స్ఫూర్తిని ప్రజలందరికీ అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది సహాయ సహకారాలతో ఆసుపత్రిని ఒక మంచి గుర్తింపు తెచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.

జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



అన్నదానం చేస్తున్న దృశ్యం

అమరాపురం జూలై 1 ప్రభాతవార్త

మండల పరిధిలో బసవనపల్లి గ్రామంలో వైద్యశాఖలో విధులు నిర్వహిస్తూ స్వర్గస్తురాలైన వన్నూరక్క52వజయంతి సందర్భంగా మంగళవారం హేమావతి హేంజేరు సిద్ధేశ్వర స్వామి దాసోహ కేంద్రంలో మరియు బుళ్ళసముద్రం తులసీదామా వృద్ధాశ్రమంలో అన్నదానం మరియు వృద్ధులకు పాలు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె భర్త సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకుడు సోమనాథ్ రెడ్డి, కుమారుడు రాహుల్ సాయి మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. వైద్యశాఖలో ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవ చేసిన వన్నూరక్క సేవలు మరువలేనిదని ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు

I కోటి 40 లక్షలు వ్యయంతో అగ్రహారం స్కూల్ బిల్డింగ్ నిర్మాణం

- పాఠశాల అభ్యున్నతికి కృషిచేసి బదిలీ అయిన టీచర్లకు సత్కారం

బదిలీ అయిన టీచర్ల ను సత్కరిస్తున్న హెచ్ఎం సర్పంచ్ టీచర్లు దృశ్యం

కొత్తచెరువు జులై 1 ప్రభాతవార్త

బుక్కపట్నం మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో హెచ్డిఎఫ్సి ఎర్గో ఇన్సూరెన్స్ కంపెనీ సహకారంతో ఒక కోటి 40 లక్షల రూపాయలు వ్యయంతో అగ్రహారం స్కూల్ బిల్డింగ్ నిర్మించడం జరిగిందని హెచ్ఎం కె. రాజు తెలిపారు మంగళవారం బదిలీ అయిన ఉపాధ్యాయులు వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శేఖర్ ,పకీరప్ప మరియు సర్పంచ్ టి. నాగేంద్రమ్మ , టి. నరసింహులు మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి ఎర్గో ఇన్సూరెన్స్ కంపెనీ 8 తరగతి గదుల తో కూడిన పాఠశాల నిర్మించారు అలాగే , నిరంతరాయంగా విద్యుత్ కోసం సోలార్ పవర్ ప్లాంట్ , డిజిటల్ బోర్డ్స్ ఫర్నిచర్స్ పాఠశాల అభివృద్ధికి డొనేట్ చేయడం జరిగింది అలాగే ప్రతిరోజు విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించేవారు కేతినేని రాజు ప్రధానోపాధ్యాయుని ఆధ్వర్యంలో విద్యార్థితో పాటు పాఠశాల అభ్యున్నతికి కృషి చేసిన టీచర్ల యొక్క సేవలు మరోలేనివి అన్నారు అగ్రహారం గ్రామ పెద్ద రాఘవేంద్ర స్వామి ద్వారా హెచ్డిఎఫ్సి ఏర్గో ఇన్సూరెన్స్ వారి సహకారంతో ఇవన్నీ చేయగలిగారు క్రమశిక్షణతో కూడిన డిజిటల్ క్లాస్ రూమ్ విద్య బోధన , విద్యార్థులకు మంచినీటి సౌకర్యం సొంత నిధులతో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు పాఠశాల యొక్క ఆవరణంలో పర్యావరణాన్ని పెంపొందించడం కోసం టీచర్లు సొంత నిధులతో మొక్కలు పెంపకం చేపట్టారు బదిలీ అయిన టీచర్ల విద్యాభివృద్ధి తో పాటు పాఠశాల అభ్యున్నతకి వారు చేసిన సేవలు కృషి అభినందించారు బదిలీ అయిన టీచర్లకు కేతినేని రాజు, కెపి శ్రీధర్ ,బండారు రామాంజనేయులకు గ్రామ సర్పంచ్ నాగేంద్రమ్మ ప్రధానోపాధ్యాయులు శేఖర్, పకీరప్ప మరియు విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు గ్రామస్తులు పూలమాలలు వేసి దుస్సాలవాలు తో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ గోపాల్ నాయక్,మోహన్ బాబు తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పివిపి మాధవ్‌ని కలసిన బిజెపి నాయకులు

నూతన బిజెపి అధ్యక్షుడు పివిపి మాధవ్ కి బాబా చిత్రపటాన్ని బహుకరిస్తున్న బిజెపి నాయకులు దృశ్యం

కొత్తచెరువు జూలై 1 ప్రభాతవార్త.

శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలాలకు చెందిన చెందిన బిజెపి నాయకులు మంగళవారం నూతనంగా ఎంపికైన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిపి మాధవ్‌నీ మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పుట్టపర్తి పట్టణ అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్, రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ హరికృష్ణ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ హోటల్ నాయుడు, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ బాలగంగాధర్, కొత్త చెరువు మాజీ అధ్యక్షులు రామానాయుడు సిమెంట్ రవి తదితరులు పాల్గొన్నారు

ఏ.నారాయణపురం గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం

- ఏ. నారాయణపురం గ్రామసభలో గ్రేడ్ 1 కార్యదర్శి ప్రవీణ్ బాబు.

ఏ నారాయణ పురం గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, జూలై 01 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం ఏ నారాయణపురం గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు, స్పెషల్ ఆఫీసర్ సురేష్ తెలిపారు. మంగళవారం ఏ నారాయణపురం గ్రామపంచాయతీలో ని సచివాలయంలో వారు గ్రామ సభ నిర్వహించారు. ముందుగా గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు వివరాలను గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే

ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఓతురు పరమేష్ ఎన్నిక

- సంక్షేమ హాస్టల్లో పునర్నిర్మాణం కోసం భవిష్యత్తు పోరాటం..
- ఆల్ ఇండియా కమిటీ (కేంద్ర కమిటీ) సభ్యులు ఓతురు పరమేష్

అనంతపురం న్యూటౌన్, జులై 1 ప్రభాతవార్త

ఎస్ఎఫ్ఐ అఖిలభారత 18వ మహాసభలు కేరళ రాష్ట్రంలో కోచికోడు జిల్లాలో జూన్ 27 నుంచి 30 వరకు నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలి పారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఎఫ్ఐ కమిటీ ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనంతపురం నుంచి జిల్లా కార్యదర్శిగా పనిచే స్తున్న ఓతురు పరమేష్ ఆల్ ఇండియా కమిటీ (కేంద్ర కమిటీ) సభ్యులుగా ఎన్నికైనట్లు తెలిపారు. కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన ఓతురు పరమేష్ మాట్లాడుతూ.. కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నిక కావడానికి సహకరించిన ఎస్ఎఫ్ఐ అఖిలభారత కమిటీ అదేవిధంగా రాష్ట్ర కమిటీకు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. సందర్భంగా కేంద్రంలో మూడోసారి అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్యా ప్రైవేటీకరణ కాషాయీకరణ చేయడానికి ఒక గొప్ప ప్రయత్నం చేస్తుంది దీనికి వ్యతిరేకంగా భవిష్యత్తులో విద్యార్థులను చైతన్యం చేస్తూ గొప్ప పోరాటానికి శ్రీకారం చుట్టపో త్తున్నా మన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా శిథిల వ్యవస్థలో ఉన్న సంక్షేమ హాస్టల్ పునర్ని ర్మాణ సాధన కోసం జిల్లాలో ఉన్నటువంటి కేంద్ర విశ్వవి ద్యాలయం పూర్తిస్థా యిలో అధ్యాపక పోస్టులు భర్తీ కోసం పూర్తిస్థాయిలో సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణం కోసం సమస్యల పరి ష్కార సాధన కోసం భవిష్య త్తులో పోరాటాలు కొనసాగిస్తామన్నారు. అదేవిధంగా కరువుకు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల విద్యా మాఫియాకు వ్యతిరేకంగా ఫీజుల నియంత్రణ చట్టం సాధన కోసం భవిష్యత్తులో పోరాటాలు కొనసాగిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఓతురు పరమేష్

ఘనంగా బిసి రమేష్‌గౌడ్ జన్మదిన వేడుకలు

- హాజరైన వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత - రక్తదానంతోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించిన సన్నిహితులు

అనంతపురం సిటీ, జులై 1 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బిసి రమేష్‌గౌడ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వ హించారు. నగరంలోని ఆయన నివాసం వద్ద ఏర్పా టు చేసిన జన్మదిన వేడుకలకు వేలాది మంది ఆయ న సన్నిహితులు, వైసిపి నేతలు బిసి సంఘాల నా యకులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పలువురు యువకులు వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో రక్తదానం చేశారు. నగరంలోని రామ్‌నగర్ అనాథ శరణాలయం లో దుప్ప ట్లను పంపిణీ చేశారు. అదే విధంగా గుంటూరు, తెనాలి, రేపల్లె, విజయ నగరం ప్రాంతాల్లో సైతం ఆయన సన్నిహితులు పలు సేవా కార్య క్రమాలను నిర్వహించారు. అదే విధంగా సాయంత్రం నగరంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రమేష్‌గౌడ్ జన్మదిన వేడుకల కు అనంతపురం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరై కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశ్శారు. ఆయా కార్యక్రమాలకు పలు వురు వైసిపి నేతలు, ప్రజా సంఘాల నేతలు హాజరయ్యారు.

బిసి రమేష్‌గౌడ్‌కు జన్మదిన వేడుకల్లో అనంత

రక్తదాతలను అభినందిస్తున్న బిసి రమేష్‌గౌడ్

భారతదేశ విప్లవోద్యమ సారథి కొండపల్లి సీతారామయ్య - పుస్తకావిష్కరణలో వక్తలు

అనంతపురం సిటీ, జులై 1 ప్రభాతవార్త

భారతదేశ విప్లవోద్యమానికి రహదారిగా కొండపల్లి సీతారామయ్య నిలిచా రని విరసం నేతలు కొనియాడారు. కమ్యునిస్టు ఉద్యమ చరిత్ర పుస్తక ఆవిష్క రణను విరసం రచయితలు పాణి, వరలక్ష్మి, నాగేశ్వరాచార్యులతో కలిసి లోచర్ల విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మావో యిస్టు అగ్రనేత లోచర్ల పెద్దారెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా ఆయన అక్షరీకరి ంచిన కొండపల్లి సీతారామయ్య మార్క్సిస్టు పాటాలను కమ్యునిస్టు పార్టీ ఉద్యమ చరిత్రగా పుస్తక రూపంలో అనువదించి స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆవిష్క రించారు. లోచర్ల పెద్దారెడ్డి మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకులు లోచర్ల విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి విరసం రచయి తలు పాణి, వరలక్ష్మి, నాగేశ్వరచార్యులు ముఖ్య వక్తలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొండపల్లి సీతారామయ్య కమ్యునిస్టు ఉద్యమచరిత్రలో ఆయన తన అనుభవాన్ని, సిద్ధాంతాన్ని రెండింటిని జోడిం చి భారత దేశంలో జరగవలసిన విప్లవోద్యమ తీరు తెన్నులను వివరిం చారన్నారు. భారతదేశపు స్థితిగతులను విశ్లేశిస్తూ మన దేశానికి జరగాల్సిన విప్లవోద్యమ రహదారిని ఈ నాటికీ అందరూ అనుసరిస్తున్నారన్నారు. భార తదేశపు విప్లవోద్యమ చరిత్ర దేశంలో కమ్యునిస్టు పార్టీ పుట్టి నప్పటి నుంచి ఇప్పటి వరకు గతంలో ఉన్న వారికి పాటంగా ఇప్పటి యువ తకు మార్గదర్శ కంగా పని చేస్తుందని పేర్కొ న్నారు. తాము నమ్మిన కమ్యు నిజం సిద్ధాంతం కోసం చివరి వరకు పని చేసిన మహోన్నత వ్యక్తులు కొండపల్లి సీతారామ య్య, లోచర్ల పెద్దారె డ్డిలు అని కొనియాడారు. ఈ సందర్భంగా లోచర్ల పెద్దారెడ్డితో తమకున్న అనుభవాలను పలు వురు వక్తలు గుర్తు చేసుకున్నారు. కార్యక్ర మంలో పలు సంఘాల నేతలు తరిమెల అమర్ నాథ్‌రె డ్డి, ఎస్ఎం.బాషా, ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, బంగి సుదర్శన్, కేశవప్ప లతోపాటు పెద్దారెడ్డి కుటుం బీకులు మనోహర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మురళీ ధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విరసం నేతలతో కలిసి పుస్తకావిష్కరణ చేస్తున్న లోచర్ల

అక్రమ ఇసుక తరలింపును అడ్డుకున్న నిదనవాడ గ్రామస్తులు

- నది పరివాహక ప్రాంతంలో ఇష్టాను సారంగా ఇసుక తవ్వకాలు

శింగనమల, జులై 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని నిదనవాడ గ్రామ సమీపంలోని పెన్నానది సమీప ంలో గత 15 రోజుల నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిం పు చేస్తున్న విషయం గమనించి మంగళవారం నిదనవాడ గ్రామస్తులు, రైతులు పెద్ద ఎత్తున వెళ్లి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను అడ్డుకున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలింపును తాము ఒప్పుకోమని, ఇసుక తరలింపు వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతా యని, రైతులు ఇసుక అక్రమ రవాణా దారులకు హెచ్చరించారు. గతంలోనే తాము అడ్డుకున్నా మరోసారి ఇసుక అక్రమ రవాణా చేస్తుండట ంతో రైతులు తీవ్రంగా ఆగ్రహంవ్యక్తం చేశారు. వెంటనే సమాచారాన్ని పోలీసులకు అందిం చి రెవెన్యూ అధికారులకు తెలిపారు. పోలీసులు తమ దృష్టికి వచ్చిన వెంటనే ఎస్ఐ విజయ్‌కుమార్, సిఐ కౌలుట్లయ్య, తహశీల్దారు శేషారెడ్డి హుటా హుటిన నిదన వాడ గ్రామానికి చేరుకుని గ్రామస్తులతో ఇసుక అక్రమంగా తరలిస్తున్న వారితో మాట్లాడి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఏవైనా ప్రభుత్వ అను మతులు ఉంటే చూపిం చాలని తహశీల్దారు శేషారెడ్డి వారిని హెచ్చరించారు. మరోసారి ఇసుక అక్రమ రవా ణాకు పాల్పడితే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. రైతులతో మాట్లాడుతూ.. ఇక ఎప్పుడైనా నది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణాకు ఎవరైనా పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించా లని, అలా కాకుండా సమస్యల జోలికి వెళ్ల వద్దని సిఐ కౌలుట్ల య్య తెలిపారు. ఈ సందర్భంగా నిదనవాడ గ్రామానికి చెందిన పెద్దక్క తహశీ ల్దారు శేషారెడ్డితో మాట్లా డుతూ.. తాము కొన్ని సంవ త్సరాలుగా మామిడి మొక్కలు నది పరివాహక ప్రాం తంలో సాగు చేస్తున్నామని, మామిడి చెట్లు చేతికి వచ్చాక ఇసుక అక్రమ రవాణ దారులు మామిడిచెట్లను జేసిబితో పెకిలించిపక్కకు పారవే స్తున్నారని, తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు. కచ్చితంగా విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఇసుక టిప్పర్లను అడ్డుకుంటున్న నిదనవాడ గ్రామస్తులు

గ్రామస్తులతో మాట్లాడుతున్న తహశీల్దారు శేషారెడ్డి

రేపు ప్రైవేటు పాఠశాలలు బంద్ - అపుస్మా రాష్ట్ర కో-ఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి

అనంతపురం న్యూటౌన్, జూలై 1 ప్రభాతవార్త

కొంతమంది స్థానిక అధికారుల స్వేచ్ఛాయుత, ఏకపక్ష చర్యలకు నిరసనగా ఈనెల 3వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలు మూసి వేస్తున్నట్లు అపుస్మా రాష్ట్ర కో ఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి శంకర్ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. సరైన ధ్రువీకరణ లేకుండా ఆర్టిఈ 12(1)సి అడ్మిష న్లను బలవంతం చేయడం, షోకాజ్ నోటీసులు జారీ చేయడం, గుర్తింపు రద్దు బెదిరింపులు, ధ్రువీకరణ లేని ఫిర్యాదుల ఆధారంగా పక్షపాత తనిఖీలు నిర్వ హించడం, అగౌరవంగా, బలవంతపు సమాచార పద్ధతులను ఉపయో గించ డం, తక్షణ సమ్మతిని డిమాండ్ చేయడం చర్యలు పాఠశాల పరిపాలన్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయన్నారు. అంతేకాకుండా 10,000 కంటే ఎక్కువ పాఠశాల యాజమాన్యాలలో 3 లక్షల మంది ఉపాధ్యాయులతో అశాంతిని సృష్టిస్తున్నాయన్నారు. అలాగే 40 లక్షలకు పైగా విద్యార్థులపై ప్రభావం చూపుతున్నాయన్నారు. సేవలందిస్తున్న ప్రైవేట్ పాఠశాలల్లో దాదాపు 85 వరకు అతి తక్కువ ఫీజులను కలిగి ఉన్నాయ న్నారు. ఇవి ప్రభుత్వం ఖర్చు (సంవత్సరానికి పిల్లవానికి దాదాపురు రూ.90,000) చేస్తున్న దానిలో మూడో వంతు కన్న తక్కువని గమనించాలన్నారు. ఈ వేధింపులు చర్యల ను ప్రభుత్వం వెంటనే గమనించాలని, నియమ ఆధారిత, పారదర్శక అమ లను నిర్ధారించాలని, లక్షలాది మంది పిల్లలకు సరసమైన, నాణ్యమైన విద్య ను అందించడానికి కట్టుబడి ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థలపై నిరంతర వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ బందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

తొలి ఏడాదిలోనే 90 శాతానికి పైగా హామీలు నెరవేర్చాం..

- ఇంటింటికి వెళ్లి మనం చేసిన మంచిని వివరించండి..- నెల రోజుల పాటు డోర్ టు డోర్ వెళ్లాలి..
- పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ దిశా నిర్దేశం..

అనంతపురం, జులై 1 ప్రభాతవార్త బ్యూరో

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 90 పైగా హామీలు నెరవేర్చామని.. ప్రతి ఒక్కరు ఇంటింటికి వెళ్లి మనం చేసిన అభివృద్ధి గురించి సంక్షేమం గురించి వివరించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి సంబ ంధించి పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నుంచి నెల రోజుల పాటు నిర్వహించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై అభిప్రాయాలు, ఇంకా ఏవైనా సంక్షేమ పథకాలు అందాలన్న అంశాల గురించి తెలుసుకోవా లన్నారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనను అలాగే వారి సమస్యల గురించి ఎప్పటికప్పుడు ఆ ఇంటి వద్ద నుంచే మై టిడిపి యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. రాప్తాడు సమీపంలో వైసిపి నాయకులు జాకీ పరిశ్రమను వెళ్లగొడితే మనం రేమండ్ కంపెనీ తెచ్చిన విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం విషయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడా నిర్లక్ష్యంగా ఉండవద్దని ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ సూచించారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

సెలక్షన్స్‌లో శ్రీ చైతన్య బాలికల ప్రభంజనం

అనంతపురం న్యూటౌన్, జులై 1 ప్రభాతవార్త

గత నెలలో జరిగిన ఐఎన్‌టి ఎస్ఓ మొదటి దశ పరీక్షలో శ్రీ చైత న్య బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ప్రభంజనం సృష్టించింది. జిటిఎస్ఓ విభాగంలో 27 మంది ఎస్‌టిఎస్ఓ విభాగంలో45 మం ది, ఎటిఎస్ఓ విభాగంలో 35 మంది, ఇటిఎస్ఓ విభాగంలో 51 మంది ఎంటిఎస్ఓ విభాగంలో 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మొత్తం అనంతపురం జోన్‌లో అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించిన విద్యాసంస్థగా శ్రీ చైతన్య బాలికల రెసిడెన్షియల్ స్కూల్ రికార్డ్ సృష్టించింది. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో శ్రీ చైతన్య ఎజిఎం సుబ్బారెడ్డి పాల్గొని ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సమీనా ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ అమృతవల్లి, డీన్ సత్యనారాయణ, సి.బ్యాచ్ ఇంచార్జ్ చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఏజిఎం సుబ్బారెడ్డి

అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎంతటి వారినైనా సహించం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెన్నానది పరివా హక ప్రాంతంలో అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హె చ్చరించారు. ఎలాంటి అనుమతులు లేకు ండా పెన్నా నది నుంచి, తాడిపత్రి వాసులు అక్రమంగా ఇసుకను యంత్రాల ద్వారా తవ్వుతున్నారని, నిదనవాడ గ్రామ రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి రెవెన్యూ, పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపా రు. పెన్నా పరివాహక ప్రాంతంలో ప్రభుత్వం ఇసుక తరలింపుకు అనుమతి ఇవ్వలేదని అన్నారు. వేలాది మంది రైతులు బోర్లు వేసుకుని పంటలను సాగు చేస్తున్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే ఆ రైతులు సాగు లేక చాలా ఇబ్బందులు పడుతారన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూట మి ప్రభుత్వం పని చేస్తుందని, రైతుల పక్షాన నిలిచి అక్రమంగా ఇసుక తరలింపు వారిపై కూటమి నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ అడ్డుకోవాలన్నారు.

అక్రమ ఇసుక తరలింపు - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెన్నానది పరివా హక ప్రాంతంలో అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హె చ్చరించారు. ఎలాంటి అనుమతులు లేకు ండా పెన్నా నది నుంచి, తాడిపత్రి వాసులు అక్రమంగా ఇసుకను యంత్రాల ద్వారా తవ్వుతున్నారని, నిదనవాడ గ్రామ రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి రెవెన్యూ, పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపా రు. పెన్నా పరివాహక ప్రాంతంలో ప్రభుత్వం ఇసుక తరలింపుకు అనుమతి ఇవ్వలేదని అన్నారు. వేలాది మంది రైతులు బోర్లు వేసుకుని పంటలను సాగు చేస్తున్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే ఆ రైతులు సాగు లేక చాలా ఇబ్బందులు పడుతారన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూట మి ప్రభుత్వం పని చేస్తుందని, రైతుల పక్షాన నిలిచి అక్రమంగా ఇసుక తరలింపు వారిపై కూటమి నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ అడ్డుకోవాలన్నారు.

సీఎం చంద్రబాబునాయుడుని కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మంగళ వారం ఉండవల్లిలోని వారి నివాసంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భ ంగా ఆమె ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు దృష్టికి నియోజకవ ర్గంలో నెలకొన్న సమస్యలు, జరుగుతున్న అభివృద్ధి గురించి తెలియజేశారు.

సీఎం చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

బుక్కరాయసముద్రం, జూలై 1 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వడియంపేట గ్రామం లో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్ర మంలో ఎంపీపీ దాసరి సునీత, గ్రామ సర్పంచు నాగార్జున పం పిణీ చేశారు.ఈ సందర్భంగ పెన్షన్ దారులు మాట్లడుతూ పెన్షన్ ఇంటి వద్దకే అందజేయ డం ఎంతో సంతోషంగా ఉంద న్నారు.1వతేది సెలవు దినం అయితే ముందురోజే పెన్షన్ పంపిచేస్తున్నారని కొనియారు.వి కలాంగురాలైన శివాని కి రూ,15000లు అందజేయడం జరిగింది.పెన్షన్ దారులు ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు బుల్లే నారాయణ స్వామి ,గ్రామస్తులు తదితిరులు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీచేస్తున్న ఎంపీపీ సునీత,సర్పంచు నాగార్జున

బలిజ కాపు తెలగ ఒంటరి కులాలకు బిసి రిజర్వేషన్లు కల్పించాలి..

- పేరూరు శ్రీనివాసులు, కాశెట్టి సంజీవ రాయుడు, గ్రంధే దివాకర్

అనంతపురం కల్చరల్, జులై 1 ప్రభాతవార్త

బలిజ కాపు తెలగ ఒంటరి కులా లకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి అనంతపురం జిల్లా బలిజ కుల సీనియర్ నాయకులు జనసేన పార్టీ నాయకులు పేరూరు శ్రీనివాసు లు, జనసేన జిల్లా నాయకులు కాశెట్టి సంజీవ రాయుడు, జనసేన నగర ఉపాధ్యక్షులు గ్రందే దివాకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన కులాలకు కేంద్ర ప్రభుత్వము ఈడబ్ల్యూఎస్ (ఎకనామికల్ వీకర్ సెక్షన్) పేరుతో పది శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వా లను ఆదేశించడం జరిగిందన్నారు. 2024 ఎన్నికలకు ముందు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని పిలుపుని వ్వడం ఎన్నికలలో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని పిలుపుతో రాష్ట్రంలోని బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలు ఏకమై కూటమి ప్రభుత్వ గెలుపుకు ఏకపక్షంగా కృషి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు 5 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వే షన్లు పునరుద్ధరించి 30/1994 జీవో ప్రకారం బీసీ రిజర్వేషన్లు కల్పించి కాపు కులాల చిరకాల కోరికను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఉపముఖ్యమ ంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని ప్రభుత్వంతో చర్చించి రిజర్వేషన్లు కొనసాగించేలా ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు కమతం వెంకటనారాయణ, పేరూరు మహాలక్ష్మి, శ్రీకాంత్ రామాంజనేయులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పేరూరు శ్రీనివాసులు, కాశెట్టి సంజీవ రాయుడు, గ్రంధే దివాకర్

ప్రైవేట్ పాఠశాలలపై ఆకస్మిక తనిఖీలు

తల్లిదండ్రులపై అధిక వసూళ్ల వేటు

నార్పల జులై 1, ప్రభాతవార్త

నార్పల మండల కేంద్రంలోని వివిధ ప్రవేటు పాఠశాలలలో అధిక ఫీజులు వసూళ్లు మరియు పాఠ్య పుస్తకాలు ,నోటు పుస్తకాలు విక్రయాలపై విద్యార్థి తల్లిదండ్రు లు, విద్యార్థి సంఘాల నాయకులు ద్వారా పిర్యాదు రావడంతో నార్పల మండల విద్యాశాఖ అధికారులు ఎం. కృష్ణయ్య, పి.నారపరెడ్డి మంగళవారం ప్రైవేట్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. మండల కేంద్రంలోని క్రాసింగ్ సమీపంలో మిత్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాల, ఎల్ ఎస్ ఆర్ డబ్ల్యు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని క్లాస్ రూములను, స్టోర్ రూములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ.. పాఠశాల లో విద్యార్థులకు పాఠ్యపు స్తకాలు, నోట్ పుస్తకాలు విక్రయించరాదన్నారు. పాఠశాల యాజమాన్యాల కు అధిక ఫీజు వసూలు చేయరాదన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను హెచ్చరించారు.

తనిఖీ చేస్తున్న అధికారులు

బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలి

అనంతపురం వైద్యం జులై 1 ప్రభాతవాబ్తలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి అనంతపురం జిల్లా బలిజకుల సీనియర్ నాయకులు పేరూరు శ్రీనివా సులు , గ్రంథే దివాకర్, కాసెట్టి సం జీవరాయుడు పేరూరు మహాలక్ష్మి కమతం వెంకటనారాయణ, రాయల్ రామాంజనేయులు సింగరాయని శ్రీని వాసులు, నారం శెట్టి వెంకటరమణ,శ్రీకాంత్‌లు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంత పురం నగరంలోని జేఎన్టీయూ వద్ద ఉన్న బలిజ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వమే బ్రిటిష్ పాలనలో బీసీ రిజర్వేషన్లను అనుభవించిన బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలకు తదనంతరం సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1956వ సంవత్సరంలో నీలం సంజీవరెడ్డి హయాం లో బీసీ రిజర్వేషన్లను తొలగించి బలిజ కులానికి తీరని ద్రోహంచేశారు. తదుపరి 1961 వ సంవత్సరంలో తొలి దళిత ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన రాయల సీమ ముద్దుబిడ్డ దామోదరం సంజీవయ్య చొరవతో కాపు కులాలకు బీసీ రిజర్వేషన్లను పునరుద్ధరించారు. అయితే 1966 వ సంవత్సరంలో సంజీ వయ్య తర్వాత అయిన ముఖ్యమంత్రి కాసు బ్రహ్మా నంద రెడ్డి బలిజ కాపు తెలగ ఒంటరి ఈ నాలుగు కులాలను రిజర్వేషన్ జాబితా నుండి తొలగిం చారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి న కోట్ల విజయభాస్కర్ రెడ్డి బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాల వారి రిజర్వేషన్లకు సంబంధించిన 30/ 1994 జీవోతో బీసీ జాబితాలో ని ఇతర కులాలతో చేర్చుతూ ఉత్తర్వులు ఇచ్చారు. కానీ కాపులను వదిలివేసి మిగిలిన అన్ని కులాల వారికి కూడా ఆ జీవో ఆధారంగా బీసీ రిజర్వేషన్లు కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాపు కులాలకు ఇచ్చిన రిజర్వేషన్లను హైకోర్టు సమర్ధించినప్పటికీ కూడా గత 30 సంవత్సరాలుగా ఆ జీవోను అమలు చేయకుండా పాలకపక్షం తుంగలోకి తొక్కి వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు, ఆనాటి నుండి నేటి వరకు ఎందరో ముఖ్యమంత్రులు మారినా ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన కాపు కులాలకు బీసీ రిజర్వేషన్లు కల్పించ లేకపో వడంతో సామాజికంగా, ఆర్థికంగా చాలా దారుణంగా వెనుకబడి వున్నామని పేర్కొన్నారు ఆర్థికంగా వెనుకబడిన కులాలకు కేంద్ర ప్రభుత్వము ఈ. డబ్ల్యూ. ఎస్(ఎకనామికల్ వీకర్ సెక్షన్) పేరుతో పది శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశిస్తే 2019 వ సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం హడావుడిగా ఈ డబ్ల

టీడీపీ కార్యకర్తల కుటుంబానికి చెక్కు పంపిణీ

కష్ట కాలంలో ఆపద్బంధులా టీడీపీ సభ్యత్వం - రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి టీడీపీ సభ్యత్వ భీమా - నిధులు మంజూరు - ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు జూలై 1 ప్రభాతవార్త

కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ఆపద్బంధులా ఆదుకుంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు.ఆత్మకూరు మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త అరుణమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించినది.ఆమె టిడిపి పార్టీ సభ్యత్వం కల్గివుం డటంతో ఆమె కుటుంబానికి ప్రమాద భీమా ద్వారా 5 లక్షలు రూపాయలు మంజూరైందని ఎమ్మెల్యే తెలిపారు.సోమవారం రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన టిడిపి కార్యకర్తల కుటుంబానికి రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత తమ క్యాంప్ కార్యాలయంలో 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ భీమా ద్వారా మంజూరైనా నిధులను రోడ్డు ప్రమాదంలో మరణించిన అరుణమ్మ కూతురు స్వాతి పేరు మీద డిపాజిట్ చేశామన్నారు.పార్టీ సభ్యత్వం కల్గిన ప్రతి కార్యకర్తకు టీడీపీ అండగా నిలుస్తుందని,వారి సంక్షేమమే లక్ష్యంగా తెలుగు దేశం పార్టీ పని చేస్తుందన్నారు.దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్య కర్తల సంక్షేమం కోసం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పార్టీ సభ్యత్వ భీమా పథకంను తీసుకొచ్చారన్నారు.అరుణమ్మ కేవలం వందరూ పాయలు కట్టి పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల ఆ కుటుంబానికి భీమా డబ్బులు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

అనంతపురం కలెక్టరేట్, జూలై 1 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన మంగళవారం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. డివిజన్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర, జిల్లా, నగర కమిటీల్లోని నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తొలి ఏడాదిలో మనం చేసిన అభివృద్ధి గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నగరంలో 292 బూత్‌లు వున్నాయని ప్రతి బూత్ ఇన్‌చార్జ్ దీనికి బాధ్యత తీసుకొని ముందుకెళ్లాలన్నారు. మనం ఇప్పటివరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలన్నారు. అలాగే గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి ఆ విధ్వంసం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నాంన్నది తెలియచేయాలన్నారు. డివిజన్ ఇన్‌చార్జ్‌లు బూత్ ఇన్‌చార్జ్‌లతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. అలాగే క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కూడా ఇందులో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. జగన్ చెబుతున్న అబద్దాల గురించి కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ జీ విత కాలం అబద్దాలు చెబుతూనే వుంటారన్నారు. ఈ ఏడాది కాలంలోనే 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోతీసుకొచ్చారన్నారు. 8.50 లక్షల ఉద్యోగాలు యువతకు ఇచ్చాంన్నారు. మన జిల్లాలో 35వేల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. రాప్తాడులో వైసిపి నాయకులు జాకీ పరిశ్రమను వెళ్లగొడితే అదే స్థానంలో రేమండ్ పరిశ్రమను తీసుకొచ్చారని దీని ద్వారా 5వేల మందికి ఉపాధి కూడా కల్పించాలన్నారు. గత ఐదేళ్లలో రౌడీషీటర్, గంజాయి వంటి వాటితో క్రైమ్ రేట్ ఏ విధంగా వుంది, ప్రస్తుతం వాటిని పూర్తిగా నియంత్రించి నేరాలను ఎలా తగ్గిస్తున్నారన్నది తెలియచేయాలన్నారు. ఎస్సి వర్గీకరణ, బిసిల సంక్షేమం కోసం 45 వేల కోట్లు కేటాయింపులు వంటి అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

-ఉపాధి హామీ కింద ప్రతి ఇంటివద్ద ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలి - అధికారులతో సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ - ఉరవకొండలో పారిశుద్ధ్యం మెరుగునకు తీసుకొంటున్న చర్యలపై ఆరా

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త

పట్టణ, గ్రామాల్లో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా పథకాలను సమర్థవంతంగా నిర్వహించి పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశించారు. పేదలకు సేవ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా మంగళవారం కలెక్టర్ ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మండలస్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై చర్చించాలన్నారు. పట్టణ, గ్రామాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటి ముందు సోక్ పిట్స్ (ఇంకుడు గుంతలు) తవ్వించాలని, పొలాల్లో నీటి నిలువ కోసం ఫారమ్ పాండ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉరవకొండ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు చేపడుతున్న చర్యలపై ఆరా తీసిన కలెక్టర్ స్వచ్ఛంధ్రకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఇంటింటికీ చెత్త సేకరణ, చెత్తతో సంపద తయారీ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, కేఆర్‌ఆరేసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, మండల ప్రత్యేక అధికారిణి, బీసీ సంక్షేమశాఖ డీడీ కుష్బూ కొఠారి, తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీవో రవిప్రసాద్, ఈవోఆర్‌డీ సతీష్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ భోగనగౌడ్, ఈడీటీ వరప్రసాద్, సర్వేయర్ రత్నాకర్‌బాబు, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య, డామా అడిషనల్ పీడీ సుధాకర్‌రెడ్డి, ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీవో సుజాత, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డు రూమ్‌లను తనిఖీ చేసిన కలెక్టర్ : స్థానిక మండల తహశీల్దార్ పాత కార్యాలయం, కొత్త కార్యాలయంలోని రికార్డు గదులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తనిఖీ చేశారు. పాత తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డును గదిని పరిశీలించి ఇక్కడ విద్యుత్ సరఫరా ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇక్కడ ఎప్పటి నుండి ఎప్పటి వరకు రికార్డులను భద్రపర్చారని తహశీల్దార్ మహబూబ్‌బాషాతో ఆరా తీశారు. అనంతరం కొత్త కార్యాలయంలోని రికార్డు గదిని పరిశీలించారు. కొన్ని సంవత్సరాలుగా మూతబడిన సబ్ జైల్‌ను సందర్శించేందుకు వెళ్లగా సబ్ జైలు తాళాలు లేవని అధికారులు కలెక్టర్‌కు తెలియజేశారు.

వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

రికార్డు గదిను పరిశీలిస్తున్న కలెక్టర్

తహశీల్దార్ మహబూబ్‌బాషాతో వివరాలు వెలుసుకొంటున్న కలెక్టర్

కాంట్రాక్టర్ల కనుసన్నలలో గోదావరి బనకచర్ల ప్రాజెక్టు - ఏపి సీపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అనంతపురం, జులై 1 ప్రభాతవార్త బ్యూరో

కాంట్రాక్టర్ల కనుసన్నలలో గోదావరి బనకచర్ల ప్రాజెక్టు కోసం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారని ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కేంద్రం బనకచర్ల ప్రతిపాదనలు తిప్పి పంపడం ముఖ్యమంత్రి ఏకపక్ష నిర్ణయాలకు చంపపెట్టు వంటిది. వెలుగొండ టన్నెల్ పూర్తి కాలేదు..పోలవరం ఎత్తు తగ్గిస్తే మాట్లాడకుండా..పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా..పోలవరం బనకచర్ల ప్రాజెక్టును తీసుకురావడమేంటి. పోలవరం బనకచర్ల విషయంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. చంద్రబాబు ఇకనైనా భూమ్మీద నడవాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, కాంట్రాక్టర్ల కోసం తీసుకువచ్చిన పీ 4 పద్ధతిని వ్యతిరేకిస్తున్నామన్నారు.

పోలవరం, పెండింగ్ ప్రాజెక్టులు వదిలేసి కొత్త ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారు, కాంట్రాక్టర్లను పక్కన పెట్టకోడానికి పోలవరం బనకచర్ల ప్రాజెక్టు తెచ్చారన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె విరమించండి

- నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి

అనంతపురం, జులై 1, ప్రభాతవార్త

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులతో మంగళవారం కమిషనర్ బాల స్వామి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు సిడిఎంఏ ఆదేశాల మేరకు వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటానికి సమ్మె విరమించేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లకు చరవాణి ద్వారా తెలియచేసారు ఆదేవిధముగా ప్రస్తుతము ప్రభుత్వము,ఆర్థిక మంత్రిత్వ శాఖ,కార్మిక శాఖ ఆధ్వర్య లో అధ్యయన కమిటీ ఏర్పాటు చేశారని వారు చర్చించి తగు నిర్ణయం తీసుకుంటారని కార్మికులకు అధికారులు వివరించారు. అయితే ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధికారుల సూచనపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తాము ధర్నా కొనసాగిస్తున్నామని వారి అనుమతి ఆదేశాలు లేకుండా సమ్మె విరమించలేమని వారు కమిషనర్‌కు విన్నవించారు, దీనిపై కమిషనర్ బాలస్వామి స్పందిస్తూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు సమ్మెను వెంటనే విరమించాలని వారు ధర్నా విరమించకుంటే ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టాల్సి వస్తుందని వారికి తెలియజేశారు. కార్మిక సంఘం ప్రతినిధులతో చర్చలు జరిపిన వారిలో సూపరిండెంట్ ఇంజనీర్ షాకీర్ హుస్సేన్,డి ఈ ఈ లు, ఏ.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక నాయకులతో చర్చలు జరుపుతున్న కమిషనర్ బాలస్వామి

ఘనంగా కోటక్ మహేంద్ర బ్యాంక్ సీనియర్ మేనేజర్ బాలాజీ ప్రకాష్ పదవీ విరమణ సభ

హిందూపురం, జులై 1 ప్రభాతవార్త

హిందూపురంలోని కోటక్ మహేంద్ర బ్యాంక్ సీనియర్ మేనేజర్‌గా పనిచేసే కె.బాలాజీ ప్రకాష్ పదవి విరమణ సందర్భంగా బాలాజీ ప్రకాష్, శైలజ ప్రకాష్ దంపతులను సోమవారం రాత్రి కోటక్ మహేంద్ర బ్యాంక్ సిబ్బంది, అధికారులు, బాలాజీ ప్రకాష్ బంధుమిత్రులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సిండికేట్ బ్యాంకు సీనియర్ మేనేజర్ రామాంజనేయులు, తదితర అధికారులు పాల్గొన్నారు. సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. కొటాక్ మహేంద్ర బ్యాంక్ సీనియర్ మేనేజర్ బాలాజీ ప్రకాష్ విధి నిర్వహణలో భాగంగా కోటక్ మహేంద్ర బ్యాంక్ పురోగతికి ఒకవైపు తోడ్పడుతూ మరోవైపు ఖాతాదారులు, ప్రజలకు ఎంతో సేవలు అందించారని కొనియా డారు. 38 ఏళ్ల సర్వీస్‌లో బ్యాంకు తరపున విశిష్ట సేవలు అందించి ఎన్నో అవార్డు తీసుకున్నాడని, ఎన్నో దేశాల్లో కూడా పర్యటించారని కూడా వెల్లడించారు. పదవీ విరమణ తరువాత మంచి జీవితాన్ని అలవర్చుకోవాలని, సుఖశాంతులతో ఉండాలని, సమాజ సేవకు పాల్పడాలని పలువురు వ్యక్తులు తమ ప్రసంగాల్లో బాలాజీ ప్రకాష్‌కు విజ్ఞప్తి చేశారు.

బ్యాంక్ సీనియర్ మేనేజర్ బాలాజీ ప్రకాష్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

బ్యాంకు సిబ్బందితో బాలాజీ ప్రకాష్ దంపతులు

వైసిపిని II సీట్లకు పరిమితం చేసినా జగన్‌రెడ్డిలో ఇంకా మార్పు రాలేదు

- జగన్‌రెడ్డిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం

- 46, 4, 37వ డివిజన్లలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జూలై 1 ప్రభాతవార్త

వైసిపిని 11 సీట్లకు పరిమితం చేసినా జగన్‌రెడ్డిలో ఇంకా మార్పు రాలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 76 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం కోసం కష్టపడుతుంటే ఆయన మాత్రం రీకాలింగ్ అంటూ విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. అనంతపురం నగరంలోని పలు కాలనీల్లో ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 46, 4, 37వ డివిజన్లలో ఆయన మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, మున్సిపల్ కమీషనర్ బాలస్వామి, టిడిపి నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి కాలనీల్లో ఘన స్వాగతం లభించింది. ఇంటింటికీ వెళ్తూ పింఛన్ దారుల స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అర్బన్ నియోజకవర్గంలో 22,600 పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2.80 లక్షల మందికి 125 కోట్ల రూపాయల పింఛన్లు ఒకటవ తేదీన ఇంటి వద్దకు వచ్చి అందచేస్తున్నామన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైతే సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దానిని గాడిలో పెడుతున్నారన్నారు. ఐదేళ్లలో ఒక్క ఇండస్ట్రీ తెచ్చావా, ఒక్క ఉద్యోగమైనా ఇచ్చావా అంటూ జగన్‌ను ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్సి, పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి ఐదు కీలక హామీలు నెరవేర్చారని గుర్తు చేశారు. పోలవరానికి ఏడాదిలోనే 14 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి.. మళ్లీ ఆ ప్రాజెక్టుకు ఊపిరి పోశారన్నారు. అమరావతికి 40 వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి రాజధానిని నిర్మిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రభుత్వం నుండి ఇంకా ఏమైనా సాయం కావాలా..?

-ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల పంపిణీ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

-వెలిగొండ గ్రామంలో లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త

ప్రభుత్వం నుండి మీరు ఇంకేమైనా సాయం కోరుకొంటున్నారా అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్దిదారులను ప్రశ్నించారు. ఉరవకొండ మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో మంగళవారం పేదలకు సేవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ పలువురు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులైన లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన దివ్యాంగులు పి.గోవిందరాజులు, జి.సిద్దప్ప, డి.బొజ్జన్న, వితంతువు పి.వీణమ్మ, వృద్ధులు పి.సుంకమ్మ, జె.పార్వతమ్మలకు పింఛన్ సొమ్మును అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదారులతో కాసేపు మాట్లాడి సమస్యలు ఏవైనా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. దీంతో పలువురు లబ్దిదారులు గ్రామంలో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని దీంతో ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎఫ్‌పీ షాపును తనిఖీ చేసిన కలెక్టర్ ఉమాదేవి అనే మహిళకు నిత్యవసరాలను పంపిణీ చేశారు.

చెత్త నింపే తొట్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన కలెక్టర్ : గ్రామంలోని ఎస్‌డబ్ల్యూసీసీ (చెత్తతో సంపద తయారీ కేంద్రం) సందర్శించిన కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అక్కడ 56,271 రూపాయల అంచనా వ్యయంతో కొత్తగా 3 చెత్తను నింపే తొట్ల నిర్మాణానికి భూమిపూజచేసి మోక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరాంజినేయులు, ఎంపీపీ నరసింహలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, మండల ప్రత్యేక అధికారిణి, బీసీ సంక్షేమశాఖ డీడీ కుష్బూ కొఠారి, తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీవో రవిప్రసాద్, ఈవోఆర్‌డీ సతీష్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య, ఎన్ఆర్‌ఈజీఎస్ ఏపీవో సుజాత, టీడీపీ నాయకులు నరేశేటి విజయభాస్కర్, మోపిడి గోవిందు, రేగటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, చిన్నరాయుడు, గురురాజ్, మేకల తిప్పన్న, మేకల సిద్దప్ప, వై.కుమార్‌స్వామి, అడ్వకేట్ వై.చిన్న రాయుడు, వై.భార్గవ్‌రాముడు, వై.ధనుంజయ, జి.లాలు స్వామి, జి.పవన్, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ జయప్రకాష్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి వంశీ తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

: చెత్త తొట్టెల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

.ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

నల్లచెరువు జూలై 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉబిచర్ల గ్రామపంచాయతీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు మండలం కన్వీనర్ రాజశేఖర్ ఉబిచర్ల గ్రామపంచాయతీ గ్రామ ప్రజలు కూటమి నాయకులు అందరూ కలిసి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ముందుకు వెళుతుందని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ లబ్ధిదారులకు మొత్తాన్ని పెంచుతూ పింఛను అందజేస్తున్నారని. గత ప్రభుత్వాలు ప్రజలను మోసపూరితమైన హామీలతో ప్రలోభ పెట్టి ప్రజలను మభ్యపరిచారని. విద్యార్థుల తల్లిదండ్రులకు అండగా ఉంటూ ఇచ్చిన హామీ మేరకు కుటుంబంలో ఎంతమంది చదువుకునే విద్యార్థులు ఉంటే అంతమందికి కూడా అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి. విద్యార్థినికి అమ్మకు వందనం నిధులను జమ చేసిన ఘనత ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిదని. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో గడిచిన సంవత్సర కాలంలో 90 పథకాలను అమలుపరిచిందని. కూటమి ప్రభుత్వంలో అన్ని పథకాలను అమలుపరిచి బలుగు బలహీన వర్గాలకు పెద్దఎత వేస్తూ అన్ని రంగాల్లో చోటు కల్పించిన ఇచ్చిన హామీల మేరకు పేదల జీవితాల్లో వెలుగులు చూస్తున్నామని. గత ప్రభుత్వంలో నిరుద్యోగులను సైతం మోసం చేస్తే. ఇచ్చిన వాగ్దానం నెరవేరుస్తూ డీఎస్సీని సైతం నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని. తెలిపారు అనంతరం టిడిపి సీనియర్ నాయకులు నర్సారెడ్డి ని ఎమ్మెల్యే పరామర్శించి. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యకర్తల ఫిర్యాదు మేరకు నూతనంగా నిర్మించిన ఉబిచర్ల సచివాలయం. రైతు సేవ కేంద్రం. ఆరోగ్య ఉప కేంద్రం. భవనాలు పూర్తి అయిన ప్రభుత్వానికి సమర్పించకపోవడంతో కాంట్రాక్టర్ రమణారెడ్డి తో ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకుని. కాంట్రాక్టర్కు రావాల్సిన బిల్లును సకాలంలో చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కాంట్రాక్టర్ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు ధన్యవాదాలు తెలియ జేశారు. తక్షణమే ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణస్వామి. ప్రత్యేక అధికారి సూర్యనారాయణ. తహసిల్దార్ రవికుమార్. ఎంపీడీవో రఘునాథ్ గుప్తా.ఏవో రామకృష్ణ. రెవి న్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి. కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి. మండల వ్యవసాయ అధికారిని లక్ష్మీ ప్రియ.వీఆర్వో అరవింద్ సర్వేయర్ సుజాత. వెల్ఫేర్ అసిస్టెంట్ జయమ్మ. డిజిటల్ అసిస్టెంట్ అజయ్.మాజీ మండల కన్వీనర్ శివారెడ్డి. మాజీ ఎంపీపీ మాబు సాహెబ్ అబ్దుల్ ఖాదర్. నాగభూషణ్ నాయుడు. సర్పంచులు హర్షవర్ధన్ నాయుడు. నాగరాజు. మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు. మండల క్లస్టర్ ఇంచార్జ్ గుత్త ప్రసాద్ మాజీ మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్లు తవళం వేణు.ఎద్దుల అంజనప్ప. బూచిపల్లి నరసింహారెడ్డి. బట్టి హైదర్ వలీ. డివి వేణు. కిరణ్ నాయుడు. రమేష్ నాయుడు. బీసీ మండల అధ్యక్షులు దేవేంద్ర గౌడ్. మండల ఉపాధ్యక్షులు నాగిరెడ్డి. యువ నాయకులు సతీష్ చౌదరి, జక్క లక్ష్మీనారాయణ. వేణుగోపాల్. భయ్యా రెడ్డి. అల్లా బకాష్.అంజనేయులు. లతోపాటు పలువురు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

వృద్ధులకు పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్

స్పాస్ పెన్షన్లు తెస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా మురళీకృష్ణ పదవీ విరమణ కార్యక్రమం

మడకశిర జులై 01 ప్రభాతవార్త; స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు సీనియర్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న బికె.మురళీకృష్ణ పదవీ విరమణ కార్యక్రమాన్ని సోమవారం రాత్రి సహచర కోర్టు సిబ్బంది మరియు న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు. పదవీ విరమణ అనంతరం కోర్టు సిబ్బంది ఆయన గురుతుగా మొక్కను నాటించారు. అక్కడ